**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 20.12.2018.**

## <u>భవానీ దీక్షల విరమణ బందో బస్తు ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్</u>

విజయవాడ నగరంలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ది.29.12.2018 నుండి ది.02.01.2019 వరకు భవానీ దీక్షల విరమణలు జరుగనున్నాయి. దీక్షల విరమణలను పురస్కరించుకుని నగరం నుండే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి మరియు ఇతర ప్రాంతాల నుండి లక్షల సంఖ్యలో భవానీ భక్తులు విచ్చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో భవానీ భక్తులు మరియు ప్రజలకు అసౌకర్యం కలుగకుండా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ది.20.12.2018వ తేది సందర్శించి భద్రతా పరమైన పలు సూచనలు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఘాట్ రోడ్డు నుండి ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడింగ్‌లు, హోమగుండాలు, ప్రసాదం కౌటర్లను మరియు అర్జున వీది పరిసర ప్రాంతాలను పోలీస్ కమీషనర్‌గారు తిరిగి ట్రాఫిక్‌ను పరిశీలించారు. అలాగే ఆలయ చుట్టు ప్రక్కల పరిసరాల్లో జరుగుతున్న భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. భవానీ దీక్షల విరమణ సమయంలో లక్షల సంఖ్యలో విచ్చేసే భవానీల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు, ప్రమాదాలకు చోటుచేసుకోకుండా అదే సమయంలో ట్రాఫిక్‌కు ఎటువంటి అవాంతరాలు ఎదురవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ, క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, లా & ఆర్డర్ డిసిపి శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, ట్రాఫిక్ ఏడిసిపి శ్రీ నాగరాజు, సిఎస్‌బి ఏడిసిపి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్, సి.ఎస్.బి ఏసిపి శ్రీ రమేష్ బాబు, వెస్ట్‌జోన్ ఏసిపి శ్రీ సుధాకర్, సౌత్‌జోన్ ఏసిపి శ్రీ రమణమూర్తి, ఒన్‌టౌన్ ఇన్‌సెస్పక్టర్ శ్రీ కాశివిశ్వనాథ్ మరియు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

--××--